క్లుప్తంగా

కార్టూన్ పోటీల్లో శివకు ఉత్తమ పురస్కారం




కమ్మర్‌పల్లి: ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం ముఖచిత్రం(పోట్రేట్)పై నిర్వహించిన కార్టూన్స్ పోటీల్లో మండలంలోని బషీరాబాద్‌కు చెందిన కార్టూనిస్ట్ డాక్టర్ శివకు ఉత్తమ పురస్కారం లభించింది. వరంగల్‌లో ఇటీవల సాగంటి ఆర్ట్స్ అకాడమీ బ్రహ్మానందం ముఖచిత్రంపై ఆన్‌లైన్‌లో నిర్వహించిన కార్టూన్ పోటీల్లో శివ పాల్గొన్నాడు. ఈ పోటీల్లో శివ వేసిన కార్టూన్‌కు ఉత్తమ పురస్కారం లభించింది. శివ ఇదివరకే పలు కార్టూన్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటాడు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్, పద్మశ్రీ ఎన్‌టీఆర్ అవార్డు, తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు సాధించాడు.

జీవన భృతి పెంచాలి

ఆర్మూర్‌టౌన్: బీడీ కార్మికుల జీవన భృతి పెంచాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిష నర్‌కు వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీ యూ రాష్ట్ర కార్యదర్శి ముత్తన్న, నాయకులు అరవింద్, తూర్పాటి శ్రీనివాస్, నజీర్, పద్మ, సునీత, లక్ష్మి, మమత, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



పెర్కిట్: మామిడిపల్లిలో ఉన్న ఆల్ఫోర్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల నిరసన

నవీపేట: ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని నిరసిస్తూ అలీసాగర్, గుత్ప లిఫ్ట్ కార్మికులు శనివారం మండలంలోని ఫకీరాబాద్‌లో బాసర రహదారిపై వానలో ధర్నా చేశారు. వేతనాలు చెల్లించే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

హామీలను అమలు చేయాలి

రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన అభయ హస్తం హామీలను అమలు చేయాలని ముదిరాజ్ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పొతంగల్, కోటగిరి మండల కేంద్రాల్లోని తహసీల్ కార్యాలయాల్లో శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమాల్లో నీరడి గంగాధర్, డాక్టర్ సాయిలు, సొప్ప శంకర్, ఉదయ భాస్కర్, కొత్తపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై అవగాహన



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో ట్రైనర్ రామకృష్ణ మాట్లాడుతూ.. మహిళలకు స్వయం ఉపాధికై మండల కేంద్రంలో బ్యూటీషియన్ కోర్సుపై నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8099587454, 9494821655 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉపాధ్యాయులకు సహకరించాలి

బాల్కొండ: విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం గంగారాం అన్నారు. పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు. తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ఎస్‌వో వినోద మట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులది కీలక పాత్ర ఉంటుందన్నారు. సమావేశాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోజంతా ముసురు..



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో ముసురు వర్షంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. రాత్రి వర్షం జోరందుకుంది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

శిథిలావస్థలో వసతి గృహం

- భయం భయంగా విద్యార్థులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

నందిపేట్: నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా ప్రారంభానికి నోచుకున్న ప్రభుత్వ బాలుర వసతి గృహం నేడు శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని దుస్థితిలో నందిపేట మండలంలోని అయిలాపూర్ వసతి గృహం అందరికి భయం కలిగిస్తోంది.

ఆదరణ కరువై..

1974 అక్టోబర్ 4న అయిలాపూర్‌లో నిర్మించిన గాంధీ స్మారక సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రారంభించారు. ఈ వసతి గృహంలో ఉండి చదివిన పలువురు విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు, ఎందరో పట్టాభద్రులు తయ్యారయ్యారు. అలాంటి వసతిగృహం నేడు ఆదరణకు కరువైంది.

స్పందించని అధికారులు

నాడు పురోగతి సాధించి నేడు అధోగతి పాలుకావడం దీన్ని పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంపై ఆందోళన కలిగిస్తోంది. 2013లో నాటి ఇంజినీరింగ్ అధికారులు దీన్ని పరిశీలించి కూలగొట్టి కొత్త భవనం నిర్మించాలని లేకుంటే వర్షాలకు భవనం పడిపోయే ప్రమాదం ఉందని నివేదికను ప్రభుత్వానికి పంపారు. అయినా ఇప్పటి వరకు స్పందించకపోవడం విచారకరం.


అయిలాపూర్‌లో శిథిలావస్థకు చేరిన బాలుర వసతి గృహం

ప్రమాదకరంగా..

ప్రస్తుత భవనం వర్షాలకు పాకురు పట్టింది. స్లాబ్ సిమెంట్ పెచ్చులు ఊడిపోయి ఇనుప చువ్వలు, పిల్లర్లు సిమెంట్ రాలిపోయి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ వసతి గృహంలోని విద్యార్థులు వర్షాకాలం వస్తే ఎప్పుడు కూలుతోందనని ప్రాణభయంతో వణికిపోతున్నారు. భయంతో తల్లితండ్రులు పిల్లలను ఈ వసతి గృహానికి పంపడానికి వారు వెనుకాడుతున్నారు. వర్షాలకు వసతి గృహం కూలి ప్రాణనష్టం జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన నూతన వసతి గృహాన్ని నిర్మించాలని కోరుతున్నారు.



పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు తేలిన స్లాబ్, పిల్లర్

రెండు లక్షల రుణమాఫీపై సందేహాలొద్దు

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట: రైతులు రెండు లక్షల రుణమాఫీపై ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రఘుపతి రెడ్డి గార్డెన్‌లో శనివారం రుణమాఫీ సంబురాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు రైతులు, నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రుణ మాఫీకానీ రైతులు అధైర్య పడొద్దని వచ్చే నెల 15 లోపు రుణమాఫీని పూర్తి చేస్తామన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 82 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్‌గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రకుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, కిషన్‌రావు, సాయారెడ్డి, గోపాల్, నవీన్‌రాజ్, మాణికేశ్వర్‌రావు, నర్సింగ్‌రావు, బాబు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులతో సమీక్ష

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి రఘుపతిరెడ్డి గార్డెన్‌లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, ప్రస్తుత వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలని సూచించారు.


కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

అర్హులకు రుణమాఫీ అందిస్తాం

బోధన్‌రూరల్: అర్హులైన రైతులకు రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెంటాకుర్దులో రుణమాఫీ ప్రకటన నేపథ్యంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రపటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేం

రెంజల్: ఉపాధ్యాయులు అందించిన సేవలు మరవలేమని కూనేపల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. స్థానిక హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల నుంచి ఇటీవల 8 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. శనివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పలువురు ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులను తీర్చిదిద్దడంతో అందించిన సేవలను గుర్తు చేశారు. ఉపాధ్యాయులతో పాటు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో శ్రీనివాస్‌ను పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు. మండల నోడల్ అధికారి ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు నీరడి సాయిలు, ప్రతినిధులు రొద్ద లింగం, కిష్టారెడ్డి, మల్లేశ్, సుద్ద శీను గంగనర్సయ్య పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

దేశం గర్వించేలా విద్యార్థులు ఎదగాలి


మాట్లాడుతున్న అనిల్‌కుమార్

- రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్

కమ్మర్‌పల్లి: దేశం గర్వించేలా విద్యార్థులు ఎదగాలని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి కల్యాణ మండపంలో మండల సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'పద్మశాలీ విద్యార్థుల ప్రతిభా పురస్కార్' కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్ మాయలో పడి సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను చదివి స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. సంఘం సభ్యులు అనిల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బిజూ దత్తాద్రి, పులగం హన్మాండ్లు, చింత తిరుపతి, రాజుల కృష్ణ మురళి, నల్ల భూమేశ్వర్, రాజశేఖర్, సుంకెట రవి, బుచ్చి మల్లయ్య, ప్రదీప్, సంజీవ్, రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ సంతోష్‌ను కలిసిన ఎమ్మెల్యేలు


బీఎల్ సంతోష్‌తో ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుడు

సుభాష్‌నగర్: బీజేపీ జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌ను నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్‌రెడ్డి, పార్టీ నిజామాబాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు దినేశ్ పటేల్ కులాచారి, మోరెపల్లి సత్యనారాయణ శనివారం ఢిల్లీలో కలిశారు. ఈసందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత, భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాలు, ప్రస్తుత రాజకీయ అంశాలపై చర్చించారు. రాబోయే స్థానిక సంస్థలు, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికతో పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని బీఎల్ సంతోష్ సూచించారు.

యువతను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోంది

పెర్కిట్: ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభ కలిగిన భారతదేశంలో దేశ విద్రోహ శక్తులు యువతను నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'వన్ డే రెడ్ రిబ్బన్ క్లబ్ పీర్ లీడర్స్ కన్వెన్షన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశ విద్రోహ శక్తులు దేశంలోని యువతను మాదక ద్రవ్యాలు, డ్రగ్స్‌కు బానిసలు చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. యువత విద్రోహుల కుట్రను తెలుసుకుని జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ పింగిళి నరసింహారావు, ఎయిడ్స్ కంట్రోల్ డీపీఎం సుధాకర్ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎ దేవేందర్, ప్రిన్సిపాల్ ఆర్‌కే పాండె, వేద ప్రకాశ్, లక్ష్మణ్, సుభాష్, కిరణ్, కైలాష్, స్వప్న, సుజిత్, సునీల్, శృతిన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అల్జాపూర్ శ్రీనివాస్

పాఠశాలల్లో 'రెయినీ డే'


కాంతి హైస్కూల్‌లో గొడుగులతో విద్యార్థులు


స్మైల్ ద స్కూల్‌లో..

పెర్కిట్/ ఆర్మూర్ టౌన్: పెర్కిట్‌లో ఉన్న కాంతి హైస్కూల్‌లో శనివారం రేయినీ సంబురాలు నిర్వహించారు. చిన్నారులు రంగు రంగు గొడుగులతో వర్షంలో నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని స్మైల్ ద స్కూల్‌లో రేయినీ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు గొడుగులు, రెయిన్ కోట్స్ ధరించి వర్షంలో నృత్యాలు చేశారు. రేయినీ డే గురించి స్కూల్ డైరెక్టర్ రఫీ గౌహర్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలోస్కూల్ కరస్పాండెంట్ షబానా గౌహర్, ఉపాధ్యాయులు సింధూర, సవిత, స్వప్న, సింధూజ, శ్రావణి, రోజా, సరిత, ప్రసన్న పాల్గొన్నారు.

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

బోధన్: అమ్దాపూర్‌లో ఉన్న కేజీబీవీలో నెలకొన్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియోజకవర్గ చైర్మన్ కర్రోల్ల సాయిలుసుభాష్ అన్నారు. అమ్దాపూర్‌లో కేజీబీవీని శనివారం సందర్శించారు. కళాశాల ప్రత్యేక అధికారిణి హిమబిందును కలిసి సమస్యలపై చర్చించారు. విద్యార్థినుల తల్లితండ్రులతో నిర్వహించిన సమావేశంలో మా ట్లాడారు. తల్లితండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. కౌన్సిల్ మండల చైర్మన్ లింగం, దిలీప్, శ్రీకరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి


ఖాజాపూర్‌లో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

బోధన్/ రుద్రూర్/ మాక్లూర్: రైతు బాగోగులు తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతి అని పలువురు వక్తలు అన్నారు. ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించడంపై అన్ని మండలాల్లోని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సంబురాలు చేపట్టారు. సాలూర మండలం ఖాజాపూర్‌లో, రుద్రూర్ మండలం చిక్కడపల్లిలో, మాక్లూర్ మండలంలోని అడవి మామిడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.


రుద్రూర్ మండలం చిక్కడపల్లిలో నాయకులు


మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లిలో..

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

రుద్రూర్: వర్షా కాలంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోటగిరి ఎంపీవో, పొతంగల్ జీపీ ప్రత్యేకాధికారి మారుతి సూచించారు. పొతంగల్ జీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం, మంచి నీటి సరాఫరాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామ ఆదాయ వ్యయాల గూర్చి చర్చించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు,

బదిలీపై వెళ్తున్న ఎంపీవోకు సన్మానం

బదిలీపై వెళ్తున్న కోటగిరి మండల పంచాయతీ అధికారి మారుతి, పొతంగల్ జీపీ బిల్ కలెక్టర్ సిద్ధారాణిని జీపీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విండో చైర్మన్ శాంతీశ్వర్ పటేల్, మాజీ ప్రజాప్రతినిధులు, కాశాగౌడ్, విఠల్, వహీద్, శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎంపీవోను సన్మానిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

వన మహోత్సవం



పెర్కిట్: మామిడిపల్లిలో ఉన్న లిల్లిపుట్ పాఠశాలలో శనివారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. మొక్కలు నాటి పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతికి సహకరించాలి



కమ్మర్‌పల్లి: విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులు సహకరించాలని కమ్మర్‌పల్లి ఎంఈవో ఆంధ్రయ్య అన్నారు. మండలంలోని చౌట్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రవర్తనలో రావాల్సిన మార్పులు, చదువుపై ఆసక్తి కల్పించాలన్నారు. పిల్లలు నిత్యం పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఉపాధ్యాయులు బంతీలాల్, శ్రీనివాస్, రాజు, మధు, వర్ష, శ్రీలత, ప్రవలిక పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ


భోజనం వడ్డిస్తున్న అన్వేష్‌రెడ్డి

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ హైస్కూలులో మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఎంతమంది చదువుతున్నారో హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించారు. భోజనం మెనూ ప్రకారం రుచికరంగా వండాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాలలో అవసరాలపై హెచ్ఎం, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి


గోన్‌గొప్పులలో మొక్క నాటుతున్న అధికారులు

భీమ్‌గల్: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పంచాయతీ అధికారులను ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆదేశించారు. మండలంలోని బడా భీమ్‌గల్, పెద్దమ్మకాడి తండా, సికింద్రపూర్, గోన్‌గొప్పుల గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఎంపీవో గంగమోహన్, ఏపీవో నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలకు ఇన్సురెన్స్ చేయించాలి


వివేకానందరెడ్డి

ఆర్మూర్‌టౌన్: వాహనదారులు తమ వాహనాలకు తప్పనిసరిగా ఇన్సురెన్స్ చేయించాలని ఎంవీఐ వివేకానందరెడ్డి అన్నారు. పెర్కిట్‌లో ఉన్న ఎంవీఐ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇన్సురెన్స్ లేని వాహనాలకు నూతన చట్టాల ప్రకారం మూడు నెలల జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. లైసెన్స్ కోసం వచ్చిన వారికి నూతన యాక్ట్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

మాక్లూర్: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవని వైద్య ఆరోగ్య అధికారులు అన్నారు. మండలంలోని అడవి మామిడిపల్లిలో ఉన్న ఒడ్డెర కాలనీలో కొనసాగుతున్న వైద్యశిబిరాన్ని జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ శనివారం సందర్శించారు. వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు ప్రకాశ్‌కుమార్, ప్రవీణ్‌రెడ్డికు పలు సూచనలు చేశారు. గ్రామ కమిటీతో మాట్లాడి వీధులు శుభ్రంగా ఉండేలా తగు జాగ్రతలు తీసుకునేలా చేయాలన్నారు. అనంతరం ఎంపీవో టి శ్రీనివాస్ వైద్య ఆరోగ్య అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి జె ముత్తెన్న, వైద్యులు స్నేహ, సరిత, సుజాత, భాగ్య, మహేశ్, శ్రీలత, పద్మావతి, పంచాయతీ కార్యదర్శి అరుణ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నాయకుల ధర్నా

ఆర్మూర్‌టౌన్: విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. పెర్కిట్ మాడల్ స్కూల్, కేజీబీవీలకు వెళ్లే ప్రాంతాల్లో వర్షపు నీరు నిలువడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి ప్రతం అందజేశారు. పీడీఎస్‌యూ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్, నిఖిల్, నాయకులు సిద్ధార్థ, మమత తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ట్విస్టర్ (హిందీ) – 11.50, 6.40, 9.30 భారతీయుడు-2 (తెలుగు) – 02.45
స్క్రీన్-2 –	కల్కి – 2898 ఏడి (3డీ-తెలుగు) – 11.00, 2.45, 6.30, 10.15
స్క్రీన్-3 –	డార్లింగ్ (తెలుగు) – 11.40, 3.05, 6.25, 9.45
స్క్రీన్-4 –	ది బర్త్‌డే బాయ్ (తెలుగు) – 02.20, క్రైమ్ రీల్ (తెలుగు) – 5.00 పేకమేడలు (తెలుగు) – 7.35 భారతీయుడు-2 (తెలుగు) – 10.15